# దేవునిశక్తి



వాట్సన్ గుడ్‌మేన్‌చే సమకూర్చబడినది

# దేవుని శక్తి

అపరిమితమైన దేవుని యొక్క నైపుణ్యతను మన సృష్టికర్త యొక్క శక్తిని పరిమితి మనుగడ గలిగి మరణపాత్రుడైన ప్రాణి ఎట్లు విశదీకరించ గలడు? సంపూర్ణమగునట్లు చేయుట అసాధ్యము. దేవుడు శక్తిమంతుడును, గొప్పవాడును, మరియు సర్వాంతర్యామి యగుటచే మన చిన్న మనస్సులకున్న జ్ఞానముచే గ్రహింపజాలము.

మానవుని కసాధ్యమని తలంచిన ఏపని నైనను దేవునికున్న శక్తిద్వారా ఆయనకు సాధ్యమేనని బైబిలు అనబడు ఆయన పుస్తకములో దేవుడు సంపూర్ణముగా మానవునికి తన్నుతాను తెలియజేసుకొనెను. మన ప్రపంచమును ఆయన

(టైటిల్ 3వ పేజీ చూడుడు.)

All scriptures are taken from the Telugu Bible with permission from the Bible Society of India.

# సృష్టించగల దేవుని శక్తి 

యెహోవా, ప్రభువా సైన్యములకధిపతియగు యెహోవా అనుపేరు వహించువాడా, శూరుడా, మహాదేవా, నీ యధికబలము చేతను చాచిన బాహువు చేతను భూమ్యాకాశములను సృజించితివి, నీకు అసాధ్యమైనదేదియు లేదు.
యిర్మీయా 32:17

ఆయన తన బలముచేత భూమిని సృష్టించెను, తన జ్ఞానముమేత ప్రపంచమును స్థాపించెను, తన ప్రజ్ఞచేత ఆకాశమును విశాలపరచెను.
యిర్మీయా 10:12

దేవుడు .....ఈ దినముల అంతమందు కుమారునిద్వారా మనతో మాటలాడెను. ఆయన కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను. హెబ్రీయులకు 1:1, 2

# 2 సాతాను ఒకగ్రహమును సృష్టించి అంతరిక్షములో నిలుపలేదు

యోహాను 1:1 మరియు 3; 10:10

ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్దఉండెను. వాక్యము దేవుడై యుండెను.... కలిగియున్న దేదియు ఆయన లేకుండ కలుగలేదు.... దొంగ దొంగతనమును హత్యను నాశనయుచేయుటకు వచ్చును గాని మరిదేనికిని రాడు ....

మరియు ఆయన _ సాతాను మెరువువలె ఆకాశమునుండి పడుట చూచితినని వారితో చెప్పెను. లూకా 10:18

నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగావుండుడి. మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు.

1 పేతురు 5:8

# అంతములేని దేవుని శక్తి

బలము తనదని దేవుడు ఒకమారు నెలవిచ్చెను. రెండుమారులు ఆ మాట నాకు వినబడెను. కీర్తనలు 62:11

మా దేవుడు ఆకాశమందున్నాడు తనకిచ్ఛవచ్చినట్లుగా సమస్తమును ఆయన చేయుచున్నాడు. కీర్తనలు 115:3

1 దినవృత్తాంతములు 29:11, 12 ఎ

యెహోవా, భూమ్యాకాశములయందుండు సమస్తమును నీ వశము, మహాత్మ్యమును, పరాక్రమమును, ప్రభావమును, తేజస్సును, ఘనతయు నీకే చెందుచున్నవి. యెహోవా. రాజ్యము నీది, నీవు అందరిమీదను విన్న అధిపతిగా హెచ్చించుకొనియున్నావు ఐశ్వర్యమును గొప్పతనమును నీవలన కలుగును.

దేవుడు చెప్పిన యేమాటయైనను నిరర్థకముకానేరదు. లూకా 1:37

# 4 దేవునియొక్క అనంతశక్తి ప్రభావము

## నిర్గమకాండము 15:7

నీ మీదికి లేచువారిని నీ మహిమాతిశయమువలన అణచివేయుదువు. నీ కోపాగ్నిని రగులజేయదువు అది వారిని చెత్తవలె దహించును.

## కీర్తనలు 147:5

మన ప్రభువు గొప్పవాడు అధికశక్తిగలవాడు. ఆయన జ్ఞానమునకు మితిలేదు.

## కీర్తనలు 145:2, 3

అనుదినము నేను నిన్ను స్తుతించెదను నిత్యము నీ నామమును స్తుతించెదను. యెహోవా మహాత్మ్యముగలవాడు ఆయన అధికస్తోత్రము నొందదగినవాడు. ఆయన మహాత్మ్యము గ్రహింప శక్యము కానిది.

# దేవునిశక్తి నిత్యమైనది 

## యెషయా 26:4

యెహోవా యెహోవాయే నిత్యాశ్రయదుర్గము యుగ యుగములు యెహోవాను నమ్ముకొనుడి.

## కీర్తనలు 90:2

పర్వతములు పుట్టకమునుపు భూమినిలోకమును నీవు పుట్టింపకమునుపు యుగయుగములు నీవె దేవుడవు.

## యిర్మీయా 10:10

యెహోవాయే నిజమైన దేవుడు. ఆయనే జీవముగల దేవుడు, సదాకాలము ఆయనే రాజు. ఆయన ఉగ్రతకు భూమి కంపించును, జనములు ఆయన కోపమును సహింపలేరు.

# ఎంతటి అద్భుతకార్యమైననూ దేవునికసాధ్యము కాదు

### *40 సంవత్సరములు పదిలక్షలమందిని పోషించెను.*

నిర్గమాకాండము 16:12 బి-15 ఎ, 35 ఎ

మీరు మాంసము తిందురు, ఉదయమున ఆహారముచేత తృప్తిపొందుదురు, అప్పుడు మీ దేవుడనైన యెహోవాను నేనే అని మీరు తెలిసికొందురని వారితో చెప్పుమనెను. కాగా సాయంకాలమున పూరేడులు వచ్చి వారి పాళెమును కప్పెను. ఉదయమున నుంచువారి సాళెముచుట్టు పడియుండెను. పడిన ఆ మంచు ఇగిరి పోయిన తరువాత నూగునుంచువలె సన్నని కణములు అరణ్యపు భూమి మీద కన బడెను. ఇశ్రాయేలీయులు దాని చూచినప్పుడు అది ఏమైనది తెలియక ఇదేమి అని ఒకరితో ఒకరు చెప్పుకొనిరి. ఇశ్రాయేలీయులు నివసింపవలసిన దేశమునకు తాము వచ్చు నలుబది యేండ్లు మన్నానే తినుచుండిరి.

## పదిలక్షలమందికి త్రాగే నీరు

### నిర్గమాకాండము 17:6 ఎ

ఇదిగో అక్కడ హోరేబులోని బండమీద నేను నీకు ఎదురుగా నిలిచెదను, నీవు ఆ బండను కొట్టగా ప్రజలు త్రాగుటకు దానిలోనుండి నీళ్ళు బయలుదేరునని మోషేతో సెలవిచ్చెను.

## పొంగుచున్న నదిని ఆపుచేసెను.

### యెహోషువ 3:17

జనులు యెరికో యెదుటను దాటగా యెహోవా నిబంధన మందసమును మోయు యాజకులు యొర్దాను మధ్య ఆరిన నేలను స్థిరముగా నిలిచిరి. జనులందరు యొర్దానును దాటుట తుదముట్టువరకు ఇశ్రాయేలీయులందరు ఆరిన నేలమీద దాటుచు వచ్చిరి.

# 8 దేవుడు గొప్ప విమోచకుడు

## దానియేలు 3:21,22,27

వారు వారి అంగీలను నిలువుటంగీలను పై వస్త్రములను తక్కిన వస్త్రములను తియ్యకయే యున్నపాటున ముగ్గురిని వేడిమిగలగి మండుచున్న ఆ గుండము నడుమ పడనేసిరి. రాజాజ్ఞ తీవ్రమైననందునను గుండము మిక్కిలి వేడిమి గలదైనందునను షద్రకు, మేషకు, అబెద్నగోలను విసిరివేసిన ఆ మనుష్యులు అగ్ని జ్వాలలచేత కాల్చబడి చనిపోయిరి. అధిపతులును సేనాధిపతులును సంస్థానాధిపతులును రాజుయొక్క ప్రధాన మంత్రులునుకూడివచ్చి ఆ మనుష్యులను పరీక్షించి, వారి శరీరములకు అగ్నియే హానిచేయకుండుటయు వారి తలవెండ్రుకలలో ఒకటైనను కాలిపోకుండుటయు, వారి వస్త్రములు చెడిపోకుండుటయు, అగ్నివాసనయైనను వారి దేహములకు తగలకుండుటయు చూచిరి.

# దేవుని మాటయందలి శక్తి 

## హెబ్రీయులకు 4:12

ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి. ప్రాణాత్మలను, కీళ్ళను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు హృదయముయొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది.

## ఎఫెసీయులకు 6:17

మరియు రక్షణయను శిరస్త్రాణమును దేవుని వాక్యమను ఆత్మఖడ్గమును ధరించుకొనుడి.

## యోహాను 8:31

కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో_మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు.

ఎలయనగా దేవత్వముయొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది. కొలస్సీయులకు 2:9

ఇదిగో కన్యక గర్భవతియై కుమారునికనును ఆయనకు ఇమ్మానుయేలను పేరుపెట్టుదురు. ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడని అర్థము. యోసేపు... ఆమె కుమారుని కనువరకు ఆమెను ఎరుగకుండెను; అతడు ఆ కుమారునికి యేసు అను పేరు పెట్టెను. మత్తయి 1:22-25

అపోస్తలుల కార్యములు 20:28

దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా వుండుడి.

# యేసుక్రీస్తు సర్వశక్తిమంతుడు 

కొలొస్సయులకు 1:13-16

ఆయన మనలను అంధకారసంబంధమైన అధికారములోనుండి విడుదలచేసి తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్యనివాసులనుగాచేసెను. ఆ కుమారునియందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది. ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడైయున్నాడు. ఎలయనగా ఆకాశమందున్నవియు, భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను. సర్వము ఆయనద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను.

మరియు యేసుక్రీస్తునుండియు...అల్ఫాయు ఒమెగయు నేనే వర్తమాన భూత భవిష్యత్కాలములలో ఉండువాడను నేనే అని సర్వాధికారియు దేవుడునగు ప్రభువు సెలవిచ్చుచున్నాడు. ప్రకటన 1:5 ఎ మరియు 8

# 12 క్రీస్తు తండ్రితోపాటు ఉన్నతుడైయున్నాడు

నేనును తండ్రియును ఏకమైయున్నాము...నేను తండ్రికిర్యలుచేయవి యెడల నన్ను నమ్మకుడి. చేసినయెడల నన్ను నమ్ముకున్నను తండ్రి నాయందును నేను తండ్రియందును ఉన్నామని నమ్ముడి. యోహాను 10:30, 38

నన్ను చూచువాడు నన్ను వంపినవానినే చూచుచున్నాడు.
యోహాను 12:45

ఆయన దేవుని మహిమయొక్క తేజస్సును ఆయన తత్వముయొక్క మూర్తి మంతమునైయుండి, తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు. పాపముల విషయములో శుద్ధీకరణము తానేచేసి, ఉన్నతలోకమందు మహామహా డగు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండెను. హెబ్రీయులకు 1:3-4

సాక్ష్యమిచ్చువారు ముగ్గురు, అని పరలోకమందురూపింపబడెను. ఆనగా తండ్రి, వాక్యము, కుమార మరియు పరిశుద్దాత్ముడు. ఈముగ్గురును ఒకటియై యున్నారు. 1 యోహాను 5:7

వారు ప్రార్థనచేయగానే వారు కూడియున్నచోటు కపించెను; అప్పుడు వారందరు పరిశుద్దాత్మతో నిండినవారై దేవునివాక్యమును ధైర్యముగా భోధించిరి. అపోస్తులులకార్యములు 4:31

ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింప బడిన పరిశుద్దాత్మద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడి యున్నది. రోమీయులకు 5:5

# 14 దేవుడు సమస్తకార్యములు చేయ సమర్థుడు

ఈయనద్వారా దేవునియొద్దకు వచ్చువారి పక్షమున విజ్ఞాపనము చేయుటకు నిరంతరము జీవించుచున్నాడు గనుక వారిని సంపూర్ణముగా రక్షించుటకు శక్తిమంతుడై యున్నాడు. హెబ్రీయులకు 7:25

తొట్రిల్లకుండ మిమ్మును కాపాడుటకును, తన మహిమ యెదుట ఆనందముతో మిమ్మును నిర్దోషులనుగా నిలువబెట్టుటకును. యూదా 1:24

అబ్రాహాము... అవిశ్వాసమువలన దేవుని వాగ్దానమునుగూర్చి సందేహింపక, దేవుని మహిమపరచి ఆయన వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసమువలన బలము నొందెను.

రోమీయులకు 4:16 సి మరియు 20, 21

# దేవుడు సమస్తకార్యములుచేయ సమర్థుడు 15

హెబ్రీయులకు 11:18 బి

ఆప్రకారముగా మృతులను సహితము లేపుటకు దేవుడు శక్తిమంతుడు....

దానియేలు 3:17, 26 ఎ, 27 బి

రాజా! మేము సేవించుచున్న దేవుడు మండుచున్న వేడిమిగల యీ అగ్ని గుండములోనుండి మమ్మును తప్పించి రక్షించుటకు సమర్థుడు. మరియు నీ వశమున పడకుండ ఆయన మమ్మును రక్షించును.... అంతట నెబుకద్నెజరు వేడిమిగలిగి మండుచున్న ఆ గుండము వాకిలి దగ్గరకువచ్చి షద్రకు, మేషాకు, అబెద్నెగో యను వారలారా, మహోన్నతుడగు దేవుని సేవకులారా బయటికివచ్చి నా యొద్దకు రండని పిలువగా... మరియు... ఆ మనుష్యులను పరీక్షించి, వారి శరీరములకు అగ్నియేహాని చేయకుండుటయు, వారి తలవెంట్రుకలలో ఒకటైనను కాలిపోకుండుటయు... అగ్నివాసనయైనను వారి దేహములకు తగలకుండుటయు చూచిరి.

# 16 దేవుడు సమస్త కార్యములుచేయ సమర్థుడు

క్రీస్తుయేసునందుంచవలసిన విశ్వాసముద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను బాల్యమునుండి నీ వెరుగుదువు.

2 తిమోతి 3:14

మనలో కార్యసాధకమైన తన శక్తిచొప్పున మనము అడుగువాటన్నిటి కంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయశక్తిగల దేవునికి, క్రీస్తుయేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగునుగాక। ఎఫెస్సీయులకు 3:20, 21

మరియు సహోదరులారా, ఇప్పుడు దేవునికిని ఆయన కృపా వాక్యమునకును మిమ్మును అప్పగించుచున్నాను. ఆయన మీకు క్షేమాభివృద్ధికలుగజేయుటకును, పరిశుద్ధపరచబడినవారిలో స్వాస్థ్యమనుగ్రహించుటకును శక్తిమంతుడు.

అపొస్తలులకార్యములు 20:32

యెహోవా, నీవు దోషములను కనిపెట్టి చూచినయెడల ప్రభువా, ఎవడు నిలువగలడు? అయినను జనులు నీయందు భయభక్తులు నిలుపునట్లు నీయొద్ద క్షమాపణ దొరుకను.

కీర్తనలు 130:3, 4

నా పేరు పెట్టబడిన నా జనులు తమ్ముతాము తగ్గించుకొని ప్రార్థనచేసి నన్ను వెదకి తమ చెడుమార్గములను విడిచినయెడల, ఆకాశమునుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి. వారి దేశము స్వస్థపరచుదును.

2 దినవృత్తాంతములు 7:14

మనుష్యకుమారుని మీద వ్యతిరేకముగా ఒకమాటపలుకువానికి పాపక్షమాపణ కలుగునుగాని, పరిశుద్ధాత్మను దూషించువానికి క్షమాపణలేదు.

లూకాసువార్త 12:10

# ఆత్మను స్వస్థపర్చు శక్తిగల క్రీస్తు

కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి పాతవి గతించెను, ఇదిగో సమస్తమును క్రొత్తవాయెను. 2 కొరింథీయులకు 5:17

బ్రతికి నాయందు విశ్వాసముంచువాడును ఎన్నటికిని చనిపోడు. ఈ మాట నమ్ముచున్నావా? యోహాను 11:26

దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును. నేను జీవము కలుగుజేయుటకు వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. యోహాను 10:10

క్రీస్తుయేసు అను మన రక్షకుని ప్రత్యక్షతవలన బయలు పరచబడినదియునైన తన కృపనుబట్టి మనలను రక్షించి, ఆ క్రీస్తుయేసు మరణమును నిరర్ధకము చేసి జీవమును అక్షయతను సువార్తవలన వెలుగులోనికి తెచ్చెను. 2 తిమోతి 1:10

## మత్తయి 8:16, 17

సాయంకాలమైనప్పుడు జనులు దయ్యములు పట్టిన అనేకులను ఆయన యొద్దకు తీసుకొనివచ్చిరి. ఆయన మాటవలన దయ్యములను వెళ్ళగొట్టి రోగుల నెల్లను స్వస్థపరచెను. అందువలన- ఆయనే మన బలహీనతలను వహించుకొని మన రోగములను భరించెనని ప్రవక్తయైన యెషయాద్వారా చెప్పబడినది నెరవేరెను.

## లూకా 8:42, 43

అప్పుడు పండ్రెండేండ్లనుండి రక్తస్రావ రోగము గలయొక స్త్రీ యెవని చేతను స్వస్థత నొందనిదై ఆయన వెనుకకు వచ్చి ఆయన వస్త్రపుచెంగుముట్టెను వెంటవే ఆమె రక్తస్రావము నిలిచిపోయెను.

# 20 సమస్త రోగములను స్వస్థపర్చగలశక్తి

## మత్తయి 8:3

అందుకాయన చెయ్యి చాపి వాని ముట్టి- నా కిష్టమే, నీవు శుద్ధుడవు కమ్మని చెప్పగా తత్క్షణమే వాని కుష్టరోగము శుద్ధియాయెను.

## లూకా 13:13

ఆమె మీద చేతులుంచగానే ఆమె చక్కగా నిలువబడి దేవుని మహిమ పరచెను.

## లూకా 7:21

ఆ గడియలోనే ఆయన రోగములును, బాధలును అపవిత్రాత్మలునుగల అనేకులను స్వస్థపరచి, చాలమంది గుడ్డివారికి చూపు దయచేసెను.

ఆయన యింట ప్రవేశించిన తరువాత ఆ గుడ్డివారు ఆయన యొద్దకు వచ్చిరి. యేసు- నేను ఇది చేయగలనని మీరు నమ్ముచున్నారా? అని అని వారినడుగగా! మత్తయి 9:28-30 ఎ

ఆయన కపెర్నహోములో ప్రవేశించినప్పుడు ఒక శతాధిపతి ఆయన యొద్దకు వచ్చి- ప్రభువా, నాదాసుడు పక్షవాయువుతో మిగులబాధపడుచు ఇంటిలో పడియున్నాడని చెప్పి ఆయనను వేడుకొనెను. యేసు- నేను వచ్చి వాని స్వస్థ పరచెదనని అతనితో చెప్పగా! అంతట యేసు ఇక వెళ్ళుము; నీవు విశ్వసించిన ప్రకారము నీకు అవునుగాకని శతాధిపతితో చెప్పెను. ఆ గడియలోనే అతని దాసుడు స్వస్థతనొందెను. మత్తయి 8:5-7 మరియు 13

22

# యేసుక్రీస్తుకు స్వస్థపర్చనసాధ్యమైన రోగమేదియు లేదు

మీలో ఎవడైనను రోగియైయున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింప వలెను. విశ్వాస సహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును, ప్రభువును అతని లేపును.. యాకోబు 5:14 ఎ 15 ఎ

బహు జనసమూహములు ఆయన యొద్దకు కుంటివారు గ్రుడ్డివారు మూగ వారు అంగహీనులు మొదలైన అనేకులను తీసికొనివచ్చి ఆయన పాదములయొద్ద పడవేసిరి, ఆయన వారిని స్వస్థపరచెను. మత్తయి 15:30

యేసు వారి సమాజమందిరములలో బోధించుచు, (దేవుని) రాజ్యమును గూర్చిన సువార్తను ప్రకటించుచు, ప్రజలలోని ప్రతివ్యాధిని, రోగమును స్వస్థ పరచుచు గలిలయ యందంతట సంచరించెను. మత్తయి 4:23

# దయ్యములను వెళ్ళగొట్టుటకు క్రీస్తు శక్తిమంతుడు

## మత్తయి 8:28-32 ఎ

ఆయన అద్దరినున్న గెదరేనీయుల దేశము చేరగా దయ్యములు పట్టిన యిద్దరు మనుష్యులు సమాధులలోనుండి బయలుదేరి ఆయనకు ఎదురుగా వచ్చిరి. వారు మిగుల ఉగ్రులైనందున ఎవడును ఆ మార్గమున వెళ్ళలేకపోయెను.

వారు- ఇదిగో దేవుని కుమారుడా. నీతో మాకేమి? కాలమురాకమునువే మమ్మును బాధించుటకు ఇక్కడికి వచ్చితివా? అని కేకలు వేసిరి. వారికి దూరమున గొప్ప పందులమంద మేయుచుండగా ఆ దయ్యములు- నీవు మమ్మును వెళ్ళగొట్టినయెడల ఆ పందుల మందలోనికి పోనిమ్మని ఆయన వేడుకొనెను. ఆయన వాటిని పొమ్మనగా!

# 24 క్రీస్తు శక్తి మరణించినవారిని లేపగలదు

## లూకా 7:14, 15

ఆయన చిన్నవాడా లెమ్మని నీతో చెప్పుచున్నాననగా! ఆ చనిపోయినవాడు లేచికూర్చుండి మాటలాడసాగెను; ఆయన అతనిని అతని తల్లికి అప్పగించెను.

## యోహాను 11:23-25 మరియు 43, 44

యేసు నీ సహోదరుడు మరలలేచునని ఆమెతో చెప్పగా మార్త ఆయనతో అంత్యదినమున పునరుత్థానమందు లేమనని యెరుగుదుననెను. అందుకు యేసు- పునరుత్థానమును, జీవమును నేనే. నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును ఆయన ఆలాగు చెప్పి- లాజరూ, బయటికి రమ్మని బిగ్గరగాచెప్పగా! చనిపోయినవాడు, కాళ్ళు చేతులు ప్రేతవస్త్రములతో కట్టబడినవాడై వెలుపలికి వచ్చెను; అతని ముఖమునకు రుమాలుకట్టియుండెను. అంతట యేసు- మీరు అతని కట్లు విప్పి పోనియ్యుడని వారితో చెప్పెను.

## యోహాను 5:25

మృతులు దేవుని కుమారుని శబ్దము విను గడియ వచ్చుచున్నది, ఇప్పుడేవచ్చి యున్నది, దానిని వినువారు జీవింతురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

## 1 థెస్సలొనీకయులకు 4:16

ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్దముతోను, దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగివచ్చును, క్రీస్తునందుండి మృతులైన వారు మొదటలేతురు.

## యోహాను 6:40

కుమారుని చూచి ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును నిత్యజీవము పొందుటయే నా తండ్రిచిత్తము; అంత్యదినమున నేను వానిని లేపుదును.

అయితే యేసువారి యొద్దకువచ్చి- పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. మత్తయి 28:18

ఆయన పరలోకమునకు వెళ్ళి దూతల మీదను అధికారులమీదను శక్తుల మీదను అధికారము పొందినవాడై దేవుని కుడిపార్శ్వమున ఉన్నాడు.
1 పేతురు 3:22

ఆయన దైవశక్తి జీవమునకును భక్తికిని కావలసినవాటినన్నిటిని మనకు దయచేయుచున్నందున. దేవునిగూర్చినట్టియు మన ప్రభువైన యేసునుగూర్చినట్టి యునైన అనుభవజ్ఞానమువలన మీకు కృపయు సమాధానమును విస్తరించునుగాక!
2 పేతురు 1:2బి, 3

## సమస్తమును తెలుసుకొనుటకు

అయినను మనము వారికి అభ్యంతరముకలుగజేయకుండునట్లు నీవు సముద్రమునకుపోయి, గాలమువేసి, మొదట పైకివచ్చు చేపను పట్టుకొని, దాని నోరు తెరచిన యెడల ఒక షెకెలు దొరకును, దానిని తీసికొని నా కొరకును నీ కొరకును వారి కిమ్మని ఆతనితో చెప్పెను. మత్తయి 17:27

గనుక ఎవడును మనుష్యవిగూర్చి ఆయనకు సాక్ష్యమియ్యనక్కరలేదు యోహాను 2:25

దేవుడు నా సువార్త ప్రకారము యేసుక్రీస్తుద్వారా మనుష్యుల రహస్యములను నిమర్శించు దినమందు ఈలాగు జరుగును. రోమా 2:16

## యావద్భూమిని అదుపుచేయుట

### కొలస్సయులకు 1:16 బి, 17

సర్వమును ఆయనద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను. ఆయన అన్నిటికంటెముందుగా ఉన్నవాడు; ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు.

## సముద్రమును, తుఫానును నిమ్మళింపచేయుటకు

### మత్తయి 8:26

అందుకాయన- అల్పవిశ్వాసులారా, యెందుకు భయపడుచున్నారని వారితో చెప్పి, లేచి గాలిని సముద్రమును గద్దింపగా మిక్కిలి నిమ్మళమాయెను.

సర్వలోక నివాసులారా, దేవునిగూర్చి సంతోషగీతము పాడుడి, ఆయన నామప్రభావము కీర్తించుడి, ఆయనకు ప్రభావము ఆరోపించి ఆయనను స్తోత్రించుడి, ఈలాగు దేవునికి స్తోత్రము చెల్లించుడి. నీ కార్యములు ఎంతో భీకరమైనవి నీ బలాతిశయమునుబట్టి నీ శత్రువులు లొంగి నీ యొద్దకు వచ్చెదరు. సర్వలోకమునకు నమస్కరించి నిన్ను కీర్తించును. నీ నామమునుబట్టి నిన్ను కీర్తించును. కీర్తనలు 66:1-4

మనము క్రీస్తుతోకూడ చనిపోయినయెడల, మృతులలోనుండి లేచిన క్రీస్తు ఇకను చనిపోడనియు, మరణమునకు ఇకను ఆయనమీద ప్రభుత్వములేదనియు యెరిగి, ఆయనతోకూడ జీవించుదురని నమ్ముచున్నాము. రోమీయులకు 6:9

## మూలాధారమైన జీవము

నీవు నీ కుమారునికిచ్చినవారికందరికిని ఆయన నిత్యజీవము అనుగ్రహించునట్లు సర్వశరీరులమీదను ఆయనకు అధికారమిచ్చితివి. యోహాను 17:2

## నజీవుడై తిరిగి లేచుటకు

నేను దాని మరల తీసికొనునట్లు నా ప్రాణము పెట్టుచున్నాను; ఇందు వలననే నా తండ్రి నన్ను ప్రేమించుచున్నాడు. ఎవడును నా ప్రాణము తీసికొనడు; నా అంతట నేనే దాని పెట్టుచున్నాను; దాని పెట్టుటకు నాకు అధికారము కలదు, దాని తిరిగి తీసికొనుటకును నాకు అధికారము కలదు; నా తండ్రి వలన ఈ ఆజ్ఞపొందితినని చెప్పెను. యోహాను 10:17, 18

## పాపములు క్షమించుటకు

### మత్తయి 9:6

అయినను పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్యకుమారునికి అధికారము కలదని మీరు తెలిసికొనవలెనని చెప్పి ఆయన పక్షవాయువు గలవాని చూచి-నీవులేచి నీ మంచమెత్తికొని నీ యింటికి పొమ్మని చెప్పెను.

## నిత్యజీవమునిచ్చుటకు

### యోహాను 10:27, 28 ఎ

నా గొఱ్ఱెలు నా స్వరము వినును, నేను వాటి నెరుగుదును, అవి నన్ను వెంబడించును. నేను వాటికి నిత్యజీవము నిచ్చుచున్నాను.

# క్రీస్తు నామములో శక్తి

మీరు నా నామమున దేనినడుగుదురో... దానిని చేతును. యోహాను 14:13

యేసు దేవునికుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవముపొందునట్లును ఇవి వ్రాయబడెను. యోహాను 20:31

అందుచేతను పరలోకమందున్న వారిలోగాని, భూమిమీద ఉన్నవారిలోగాని, భూమిక్రింద ఉన్నవారిలోగాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను.
ఫిలిప్పీయులకు 2:9-11

దేవుని కృపామహదైశ్వర్యమునుబట్టి ఆప్రియునియందు ఆయన రక్తము వలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది. ఎఫెస్సీయులకు 1:7

వీరు మహాశ్రమలనుండి వచ్చినవారు, గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపుచేసికొనిరి. ప్రకటన 7:14 బి

అయితే ఆయన వెలుగులోనున్నప్రకారము మనమును వెలుగులో నడచినయెడల. మనము అన్యోన్యసహవాసము గలవారమైయుందుము, అప్పుడు ఆయన కుమారుడైన యేసురక్తము ప్రతిపాపమునుండి మనలను పవిత్రులనుగాచేయును. 1 యోహాను 1:7

# 34 దేవునిశక్తినిగూర్చి ఆయనకు స్తోత్రముచేయుడి

అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తనవెలుగులోనికి మిమ్మును పిలిచినవాని గుణాతిశయములను ప్రచురముచేయునిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని పొత్తయిన ప్రజలునై యున్నారు. 1 పేతురు 2:9

సీయోను దాసియైన యెహోవాను కీర్తించుడి ఆయన క్రియలను ప్రజలలో ప్రచురముచేయుడి. కీర్తనలు 9:11

వధింపబడిన గొఱ్ఱెపిల్ల శక్తియు ఐశ్వర్యమును జ్ఞానమును బలమును ఘనతయు మహిమయు స్తోత్రమును పొందనర్హుడని గొప్ప స్వరముతో చెప్పుచుండిరి. ప్రకటన 5:12

మారుమనస్సుపొందు, విశ్వాసముంచు, స్వీకరించు

మార్కు 1:14 బి, 15

యేసు కాలము సంపూర్ణమైయున్నది, దేవుని రాజ్యము సమీపించియున్నది; మారుమనస్సుపొంది సువార్తనమ్ముడని చెప్పుచు దేవునిసువార్త ప్రకటించుచు వచ్చెను.

యోహాను 1:10 మరియు 12

ఆయన లోకములో ఉండెను, లోకమాయనమూలముగా కలిగెనుగాని లోకమాయనను తెలిసికొనలేదు. తన్ను ఎందరంగీకరించిరో వారి కందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారమనుగ్రహించెను.

తండ్రి యేలాగు తనంతట తానే జీవముగలవాడై యున్నాడో ఆలాగే కుమారుడును తనంతట తానే జీవముగలవాడై యుండుటకు కుమారునికి అధికారము అనుగ్రహించెను. యోహాను 5:26

ఇరుకు ద్వారమున ప్రవేశించుడి; నాశనమునకుపోవు ద్వారము వెడల్పును ఆ దారి విశాలమునైయున్నది. దానిద్వారా ప్రవేశించువారు అనేకులు. జీవమునకు పోవుద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది, దాని కనుగొనువారు కొందరే. మత్తయి 7:13, 14

యేసు నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు. యోహాను 14:6

### పరలోకమునకు కొనిపోవుటకు శక్తి

### అపోస్తలుల కార్యములు 4:12

మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణపొందలేము అనెను.

### నరకములో పడద్రోయుటకు శక్తి

### మత్తయి 10:28

మరియు ఆత్మను చంపనేరక దేహమునే చంపు వారికి భయపడకుడి గాని ఆత్మను దేహమును కూడ నరకములో నశింపజేయగలవానికి మిక్కిలి భయపడుడి.

# 38 అతిహీనులనురక్షించుటకు క్రీస్తుయొక్క శక్తి

సువార్తనుగూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతి వానికి మొదట యూదునికి, గ్రీసుదేశస్థునికి కూడ రక్షణకలుగజేయుటకు అది దేవుని శక్తియైయున్నది. రోమీయులకు 1:16

కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు. పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమి వలన ఉపేక్షించినందున.

రోమీయులకు 3:24, 25 ఎ

పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మ తగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునై యున్నది. అట్టివారిలో నేను ప్రధానుడను. 1 తిమోతి 1:15

# రక్షణ తక్కువ వెలగలదికాదు అయినను ఉచితము

*దేవునికింత ఖరీదై నది వేరొకటిలేదు.*

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునటు ఆయనను అనుగ్రహించెను. యోహాను 3:16

*పొందగోరువారికి ఉచితము*

ఆత్మయు పెండ్లికుమార్తెయు రమ్ము అని చెప్పుచున్నారు. వినువాడును రమ్ము అని చెప్పవలెను; దప్పిగొనిన వానిని రానిమ్ము; ఇచ్ఛయించు వానిని జీవ జలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము. ప్రకటన 22:17

# 40 ప్రభువైన యేసుక్రీస్తుకు సంపూర్ణముగా విధేయుడవు కమ్ము

## పాపములు ఒప్పుకొని పశ్చాత్తాప పడుము

మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగాచేయును. 1 యోహాను 1:9

## దేవునికుమారుని యందు విశ్వాసముంచుము

ఆ సాక్ష్యమేమనగా దేవుడు మనకు నిత్యజీవమును దయచేసెను; ఈ జీవము ఆయన కుమారునియందున్నది. దేవుని కుమారుని అంగీకరించువాడు జీవముగలవాడు, దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవములేనివాడే.

1 యోహాను 5:10, 11

## భయమునకు బదులు ప్రేమ

### 2 తిమోతి 1:7

దేవుడు మనకు శక్తియు ప్రేమయు ఇంద్రియ నిగ్రహమునుగల ఆత్మనే యిచ్చెనుగాని పిరికితనముగల ఆత్మనియ్యలేదు.

## ద్వేషమునకు బదులు ప్రేమ

### గలతీయులకు 5:22, 23

అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘ శాంతము, దయాళుత్వము. మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము ఇట్టివాటికి విరోధమైన నియమమేదియులేదు.

# నిజమైన విశ్వాసులలో దేవునిశక్తి

## ప్రేమకు బదులు శాంతి

శాంతి మీకనుగ్రహించి వెళ్ళుచున్నాను; నా శాంతినే మీకనుగ్రహించు చున్నాను. లోకమిచ్చునట్టుగా నేను మీ కనుగ్రహించుటలేదు; మీ హృదయమును కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి. యోహాను 14:27

కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునితో సమాధానము కలిగియుందము.
రోమీయులకు 5:1

శరీరానుసారమైన మనస్సు మరణము; ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునై యున్నది. రోమీయులకు 8:5బి, 6

### స్థిరత్వము, అభయము

దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలుసుకొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను.

1 యోహాను 5:13

### నిశాదమునకు బదులు దైవానందము

మీయందు నా సంతోషముఉండవలెననియు, మీ సంతోషము పరిపూర్ణము కావలెననియు, ఈ సంగతులు మీతో చెప్పచున్నాను. యోహాను 15:11

అటువలె మీరును ఇప్పుడు దుఃఖఃసడుచున్నారు గాని మిమ్మును మరల చూచెదను, అప్పుడు మీ హృదయము సంతోషించును. మీ సంతోషమును ఎవడును మీ యొద్దనుండి తీసివేయుడు. యోహాను 16:22

### బలహీనతకు బదులు బలము

తుదకు ప్రభువుయొక్క మహాశక్తిని బట్టి ఆయనయందు బలవంతులై యుండుడి. ఎఫెసీయులకు 6:10

### అబద్ధమునకు బదులు సత్యము

మరియు మీరు సత్యమును గ్రహించుడి, అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును. యోహాను 8:32

### దుర్నిరీక్షణకు బదులు నిరీక్షణ

శుభప్రదమైన నిరీక్షణ నిమిత్తము, అనగా మహా దేవుడను మన రక్షకుడునైన యేసుక్రీస్తు మహిమయొక్క ప్రత్యక్షతకొరకు ఎదురు చూచుచున్నాము. తీతుకు 2:12 బి, 13

### అపజయమునకు బదులు జయము

దేవుని మూలముగా పుట్టిన వారందరును లోకమును జయించుదురు లోకమును జయించిన విజయము మన విశ్వాసమే. 1 యోహాను 5:4

మరియు అగ్నితో కలిసియున్న స్పటికపు సముద్రము వంటిది ఒకటి నేను చూచితిని. ఆక్రూర మృగమునకును దాని ప్రతిమకును దాని పేరుగల సంఖ్యకును లోబడక వాటిని జయించినవారు దేవుని వీణలుగలవారై, ఆ స్పటికపు సముద్రమునొద్ద నిలిచియుండుట చూచితిని. ప్రకటన 15:2

### క్రీస్తును పోలియుండుట సంభవించును

### 1 యోహాను 2:6

ఆయనయందు నిలిచియున్నవాడనని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచు

## అంతఃపురుషునిలో బలము

మీరు అంతరంగ పురుషునియందు శక్తి కలిగి ఆయన ఆత్మవలన బలపరచ బడునట్లుగాను, తన మహిమైశ్వర్యము చొప్పున మీకు దయచేయవలెనియు ప్రార్థించు చున్నాను. ఎఫెస్సీయులకు 3:15, 17

## సాక్ష్యమిచ్చుటకు శక్తి

అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు. గనుక మీరు యెరూషలేములోను ... భూదిగంతముల వరకును, నాకు సాక్షులై యుందురవి చెప్పెను. అపొస్తలుల కార్యములు 1:8

## దేవుని శక్తి

నీవు లోకములో నుండి వారిని తీసికొని పొమ్మని నేను ప్రార్థించుటలేదు గాని దుష్టునినుండి వారిని కాపాడుమని ప్రార్థించుచున్నాను. యోహాను 17:15

అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తువలన మీ హృదయములకును మీ తలంపులకును కావలి యుండును.
ఫిలిప్పీయులకు 4:7

ప్రభువునందు బలవంతులై యుండుడి, మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి.
ఎఫెసీయులను 6:10 బి, 11

## మన విశ్వాసముద్వారా మన ఏకైక దేవుడు సఫలము చేయును

ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించుననునదియే. మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మన మెరిగిన యెడల మన మాయనను వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదుము. 1 యోహాను 5:13, 14

యెహోవాను బట్టి సంతోషించుము ఆయన నీ హృదయ వాంఛలను తీర్చును. నీ మార్గమును యెహోవాకు అప్పగించుము, నీవు ఆయనను నమ్ముకొనుము ఆయన నీ కార్యము నెరవేర్చును. కీర్తనలు 37:4, 5

సృష్టించి ఈ అనంత విశ్వములో వ్రేలాడదీసెను. అప్పటినుండి ఆయన పోషణా శక్తిద్వారా అది వేలాది సంవత్సరముల తరబడి వ్రేలాడుచున్నది సాతాను యొక్కయు మానవుని యొక్కయు వినాశన కరమైన శక్తులున్నప్పటికి మన భూమి యొక్క అవసరతలను ఆయన తీర్చుచున్నాడు.

దేవుడు తెలియజేసిన అనంతమైన ఆయన శక్తిని గూర్చి గ్రహించుటకు దేవుని వాక్యమును పఠించుదము.

— వాట్సన్ గుడ్మేన్

ఉచితము - అమ్మబడదు

Cover photo STSci-PRC203-11a of Helix Nebula courtesy of NASA and STSci
www.wmpress.org 6-22

Read booklets online or by App
www.wmp-readonline.org
718 Telugu POG